మరో ప్రజా సంకల్పం

శనివారం, 17 అక్టోబరు 2026 | Evening News Bulletin | పేజీలు : 8

ప్రతి రోజూ సాయంత్రం మరో ప్రజాసంకల్పం ఈ-పేపర్‌లో వచ్చే సమాచారం కోసం
ఈ QR కోడ్‌ను స్కాన్ చేసి వాట్సాప్ ఛానల్‌లో జాయిన్ అవ్వండి.

రెండో రోజూ రక్తచరిత్ర

పోలీసులను ముందుపెట్టి చంద్రబాబు రక్తచరిత్ర



పులివెందులలో పోలీసుల కాల్పులు

- పులివెందులలో పోలీసుల దాష్టీకం
- లాఠీఛార్జ్, టియర్ గ్యాస్, 6 రౌండ్ల కాల్పులతో అరాచకం
- వైయస్సార్ సీపీ శ్రేణులే లక్ష్యంగా టీడీపీ దాడులు
- ఎక్కడికక్కడ అడ్డగింతలు, దౌర్జన్యాలు
- వైయస్సార్ సీపీ కార్యకర్తపై కత్తిపోట్లు
- నామినేషన్లు వేయకుండా అడుగడుగునా అడ్డగింత
- రాజంపేటలో ఎమ్మెల్యే ఇల్లు, కార్లపై టీడీపీ రౌడీల దాడి
- దర్శిలో వైయస్సార్ సీపీ అభ్యర్థి వెంకటరెడ్డిపై టీడీపీ దాడి
- రాయచోటిలోనూ టీడీపీ శ్రేణుల రాక్షసకాండ
- రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న నారాసుర హింసాకాండ

స్థానిక ఎన్నికల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా రెండో రోజు రక్తచరిత్ర కొనసాగింది. పోలీసులను అడ్డు పెట్టి చంద్రబాబు సర్కార్ అరాచకాలను కొనసాగించింది. పులివెందులలో ఏకంగా పోలీసులే పచ్చచొక్కాలు వేసుకున్నట్లుగా అవతారమెత్తి వైయస్సార్ సీపీ శ్రేణులపై దాష్టీకం ప్రదర్శించారు. వైయస్సార్ సీపీ కార్యకర్తలే లక్ష్యంగా కాల్పులు జరిపారు. టియర్ గ్యాస్ ప్రయోగించారు. లాఠీచార్జ్ చేశారు. టీడీపీ గూండాల అరాచకాలు, దాడులతో విధ్వంసకర వాతావరణం సృష్టించారు.

- మిగతా 2,6 పేజీల్లో..



కడపలో మాజీ డిప్యూటీ మేయర్ తనయుడు మురాద్ బాషాకు కత్తి పోట్లు



పులివెందులలో దాడికి గురైన వైయస్సార్ సీపీ నాయకుడు





పులివెందులలో గడికోట పవన్ కుమార్ పై కత్తిపోట్లు.. కాలికి, చేతికి తీవ్ర గాయాలు



పులివెందులలో వైయస్సార్ సీపీ శ్రేణులను అడ్డుకుంటున్న పోలీసులు

రెండో రోజూ రక్తచరిత్ర

పోలీసులను ముందుపెట్టి చంద్రబాబు రక్తచరిత్ర



అన్నమయ్య జిల్లాలో టీడీపీ కార్యకర్తల దాడులు



పుంగనూరులో నామినేషన్ అడ్డుకోవడంతో నిరసన తెలుపుతున్న వైయస్సార్ సీపీ అభ్యర్థులు



పులివెందులలో వైయస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలపై టియర్ గ్యాస్ ప్రయోగిస్తున్న పోలీసులు



పుంగనూరు చోద్యం చూస్తున్న పోలీసులు



కడప గాంధీ నగర్ సర్కిల్ లో వైయస్సార్ సీపీ శ్రేణులపైకి కర్రలు, రాళ్లు విసురుతున్న టీడీపీ మూకలు



పులివెందులలో పోలీసుల కాల్పులు



దర్శిలో వందలాది మంది పోలీసులను మోహరించి అడ్డగింత


పులివెందులలో వైయస్సార్ సీపీ శ్రేణులను అడ్డుకుంటున్న పోలీసులు

రెండో రోజూ రక్తచరిత్ర



పులివెందులలో వైయస్సార్ సీపీ నేతకు చెందిన చికెన్ సెంటర్ ను తగలబెట్టేందుకు పెట్రోల్ తీసుకెళ్తున్న టీడీపీ గూండాలు



పులివెందులలో వైయస్సార్ సీపీ నేతకు చెందిన చికెన్ సెంటర్ ను తగలబెట్టేందుకు పెట్రోల్ తీసుకెళ్తున్న టీడీపీ గూండాలు



దర్శిలో వైయస్సార్ సీపీ నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు


కడప గాంధీనగర్ నామినేషన్ సెంటర్ వద్ద నామినేషన్ వేసేందుకు వెళ్లిన శాంసన్ పై టీడీపీ గూండాల దాడి



బద్వేల్ లో నామినేషన్ పత్రాలను లాక్కెళ్తున్న టీడీపీ ఇంచార్జ్ సూర్యనారాయణరెడ్డి


గుత్తిలో వైఎస్సార్సీపీ అభ్యర్థులపై దాడి.. నామినేషన్లకు వెళ్తున్న వైఎస్సార్సీపీ నేతలను అడ్డుకున్న పోలీసులు

రెండో రోజూ రక్తచరిత్ర

పోలీసులను ముందుపెట్టి చంద్రబాబు రక్తచరిత్ర



దర్శిలో నామినేషన్ పత్రాలను చించేస్తున్న టీడీపీ రౌడీలు



కడపలో పోలీసుల తీరును నిరసిస్తూ రవీంద్రనాథ్ రెడ్డి, అంజాద్ బాషా ఆందోళన



కడపలో గాయపడిన వైయస్సార్ సీపీ అభ్యర్థి





తిరుపతిలో ఎంపీ గురుమూర్తి దగ్గర నుంచి నామినేషన్ పత్రాలను పోలీసుల సమక్షంలోనే లాక్కొన్న టీడీపీ రౌడీలు



కమలాపురంలో వైయస్సార్ సీపీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్న టీడీపీ గూండాలు... లక్ష్మీ నారాయణమ్మ గొంతు నులిమి రక్కిన పోలీసులు





తిరుపతిలో ఆర్వోకు సమర్పించే నామినేషన్ పత్రాల్ని చింపేసిన టీడీపీ గూండాలు





రెండో రోజూ రక్తచరిత్ర

వైయస్ఆర్ కడప జిల్లాలో కత్తిపోట్లు, కాల్పుల కలకలం | నామినేషన్ల వేళ రెచ్చిపోయిన పచ్చ గూండాలు

వైయస్ఆర్ జిల్లా: స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల వేళ అధికార పార్టీ నేతలు బరితెగించారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో వైయస్ఆర్సీపీ అభ్యర్థులు, నేతలు, కార్యకర్తలపై దాడులు, కత్తిపోట్లు, కాల్పుల ఘటనలు కలకలం రేపాయి. నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకోవడం, నామినేషన్ పత్రాలను చించివేయడం, బెదిరింపులకు పాల్పడటం వంటి ఘటనలపై వైయస్ఆర్సీపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ప్రక్రియలో అభ్యర్థులకు రక్షణ కల్పించి, దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కడపలో కత్తితో దాడి.. గాంధీనగర్లో ఉద్రిక్తత

కడపలో మాజీ కార్పొరేటర్ కుమారుడు మురాద్పై కత్తితో దాడి జరిగినట్లు వైయస్ఆర్సీపీ వర్గాలు తెలిపాయి. గాంధీనగర్ పాఠశాల సమీపంలో కత్తులు, కర్రలు, రాళ్లతో కొందరు సంచరించడంతో ఉద్రిక్తత నెలకొన్నట్లు పేర్కొన్నాయి. ఈ ఘటనలను నిరసిస్తూ వైయస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ బాషా తదితరులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు.

నామినేషన్ కేంద్రాల వద్ద అడ్డంకులు.. పత్రాల చించివేత

కడప కార్పొరేషన్ పరిధిలోని నామినేషన్ కేంద్రాల వద్ద టీడీపీ శ్రేణులు భారీగా మోహరించి వైయస్ఆర్సీపీ అభ్యర్థులను అడ్డుకున్నట్లు పార్టీ వర్గాలు ఆరోపించాయి. పులివెందుల ప్రాంతం నుంచి కూడా కార్యకర్తలను తరలించినట్లు పేర్కొన్నాయి. గాంధీనగర్ నామినేషన్ కేంద్రం సమీపంలోని కోటిరెడ్డి కాలేజీ వద్ద వైయస్ఆర్సీపీ అభ్యర్థి త్యాగరాజుపై దాడి చేసి నామినేషన్ పత్రాలను చించివేసినట్లు తెలిపాయి. అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసుకోలేని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశాయి.

మహిళా అభ్యర్థి కుటుంబానికి పోలీసుల బెదిరింపులంటూ అభ్యంతరం

కడప యువజన విభాగం అధ్యక్షుడు గుంటి నాగేంద్ర తల్లి నామినేషన్ వేయడానికి వెళ్తున్న సమయంలో వన్టౌన్ సీఐ తిమ్మారెడ్డి అవమానకరంగా మాట్లాడి, కుటుంబ సభ్యులను బెదిరించారని వైయస్ఆర్సీపీ వర్గాలు ఆరోపించాయి. మహిళా అభ్యర్థులకు భద్రత కల్పించాల్సిన పోలీసులు ఇలా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించాయి. ఎన్నికల సమయంలో మహిళలు సహా ప్రతి అభ్యర్థికి రక్షణ కల్పించాలని కోరాయి.

కమలాపురంలో నరేన్రెడ్డిని అదుపులోకి తీసుకునేందుకు యత్నం

కమలాపురం నగర పంచాయతీలో వైయస్ఆర్సీపీ ఇన్చార్జ్ నరేన్రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించడంతో ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో గుమిగూడినప్పటికీ వారిపై చర్యలు తీసుకోకుండా తమ నాయకుడిని తరలించేందుకు ప్రయత్నించడం ఏమిటని వైయస్ఆర్సీపీ కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తం చేశారు. అన్ని పార్టీలకు సమానంగా చట్టాన్ని అమలు చేయాలని కోరారు.

పులివెందులలో లాఠీచార్జ్.. టియర్ గ్యాస్, కాల్పుల ఆరోపణలు

పులివెందులలో నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన వైయస్ఆర్సీపీ కౌన్సిలర్లు, నేతలు, కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జ్ చేసి, టియర్ గ్యాస్ ప్రయోగించినట్లు పార్టీ వర్గాలు ఆరోపించాయి. గాల్లోకి కాల్పులు జరిపారని, నేతల వాహనాలను ధ్వంసం చేశారని పేర్కొన్నాయి. నామినేషన్ కేంద్రం సమీపంలో టీడీపీ శ్రేణులు వేటకొడవళ్లు, ఇనుప రాడ్లతో మోహరించాయని, ఘటనలను చిత్రీకరిస్తున్న మీడియా ప్రతినిధులపైనా దాడులు జరిగాయని తెలిపాయి. ఎంపీ వైఎస్ అవినాష్రెడ్డితో పాటు పలువురు నేతలను పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ వైయస్ఆర్సీపీ నేతలు ధర్నా చేపట్టారు.

చికెన్ సెంటర్కు నిప్పు.. బాధితుడిని పరామర్శించిన ఎంపీ

పులివెందులలో వైయస్ఆర్సీపీ నేతకు చెందిన చికెన్ సెంటర్తో పాటు ఇతర సామగ్రికి అర్ధరాత్రి నిప్పు పెట్టిన ఘటన కలకలం రేపింది. నామినేషన్ల నేపథ్యంలో బెదిరింపులకు పాల్పడేందుకే ఈ చర్యకు దిగినట్లు పార్టీ వర్గాలు ఆరోపించాయి. సమాచారం అందుకున్న ఎంపీ వైఎస్ అవినాష్రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి బాధితుడిని పరామర్శించారు. దాడులు, బెదిరింపులకు భయపడకుండా ఎన్నికలను ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

జిల్లాలో నామినేషన్లసందర్భంగా చోటుచేసుకున్న ఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వైయస్ఆర్సీపీ నేతలు కోరుతున్నారు. నామినేషన్ కేంద్రాల పద్ద భద్రతను పటిష్ఠం చేసి, అభ్యర్థులందరికీ స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.





వైయస్ఆర్సీపీ నేతలకు పోలీసుల నోటీసులు

కడపలో వైయస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ బాషాకు పోలీసులు నోటీసులు అందించారు. నామినేషన్ల హక్కులను కాపాడుకునేందుకు ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడతామని, ఎలాంటి ఒత్తిళ్లకూ వెనక్కి తగ్గబోమని వారు స్పష్టం చేశారు. పులివెందులలో ఎంపీ వైఎస్ అవినాష్రెడ్డికి 144 సెక్షన్ అమల్లో ఉందంటూ ర్యాలీలు, ధర్నాలు నిర్వహించవద్దని అర్బన్ సీఐ పురుషోత్తంరాజు నోటీసులు అందించారు. కడప మేయర్ అభ్యర్థి బండి దీప్తి ఇంటి వద్దకు కూడా పోలీసులు నోటీసులతో వచ్చినట్లు సమాచారం.



స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలు, సెంటర్ల వారీగా టీడీపీ అరాచకాలు

దాడులు, నిర్బంధాలు, నామినేషన్ల అడ్డగింతలు

1. పల్నాడు జిల్లా

గురజాల - వైఎస్సార్సీపీ నేతల అక్రమ నిర్బంధం

గురజాల నగర పంచాయతీ చైర్మన్ అభ్యర్థి పోలు వీరారెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.
వైఎస్సార్సీపీ నేతలు యనుమల మురళీధర్‌రెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర్లను కూడా తీసుకెళ్లిన పోలీసులు.
మాట్లాడాలని పోలీస్ స్టేషనుకు పిలిపించిన టౌన్ సీఐ మురళి.
ముగ్గురు వైఎస్సార్సీపీ నేతలను ప్రైవేట్ వాహనంలో తీసుకెళ్లిన సీఐ.
వారిని ఎక్కడికి తరలించారో తెలియని పరిస్థితి.
మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిని కూడా గృహనిర్బంధం చేసిన పోలీసులు.

కారాలపాడు

వైఎస్సార్సీపీ సీనియర్ నేత, సర్పంచ్ చల్లా శివారెడ్డిని తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో అదుపులోకి తీసుకున్న పోలీసులు.

పిడుగురాళ్ల - అర్ధరాత్రి నిర్బంధాలు

మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్లు దాఖలు చేయనున్న వైఎస్సార్సీపీ అభ్యర్థులను అర్ధరాత్రి అదుపులోకి తీసుకున్న పోలీసులు.
గుర్రం అప్పిరెడ్డి, నండ్యాల బాబు, కందుకూరు శీను, ఈర్ల శివ, మంద ఆనంద్, వేముల కిరణ్, ఓర్సు దుర్గాప్రసాద్, చల్లా శివారెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.
వైఎస్సార్సీపీ నాయకులు అల్లు పిచ్చిరెడ్డి, మంద సుధీర్, కణాల శ్రీనివాస్ రెడ్డిని కూడా అదుపులోకి తీసుకున్న పోలీసులు.

దాచేపల్లి - నామినేషన్లకు అడ్డంకులు

మాజీ మున్సిపల్ చైర్మన్ కొప్పల సాంబయ్య ఆధ్వర్యంలో నామినేషన్లు వేయడానికి బయలుదేరిన వైఎస్సార్సీపీ అభ్యర్థులను అడ్డుకున్న పోలీసులు.
ర్యాలీగా వెళ్లడానికి అనుమతి లేదని పోలీసుల అభ్యంతరం.
నామినేషన్ కేంద్రం వద్ద రాళ్లు, కర్రలతో మోహరించిన టీడీపీ కార్యకర్తలు.
పోలీసులకు, కొప్పల సాంబయ్యకు మధ్య తీవ్ర వాగ్వాదం.
పోలీసుల వైఖరిని నిరసిస్తూ రోడ్డుపై బైఠాయించిన వైఎస్సార్సీపీ అభ్యర్థులు.
అంతకుముందు రోజు చైర్మన్ అభ్యర్థి కొప్పుల రవికుమార్ అరెస్టుపైనా వైఎస్సార్సీపీ నిరసన.

2. వైఎస్సార్ కడప జిల్లా

కడప కార్పొరేషన్ - నామినేషన్ కేంద్రాల వద్ద ఉద్రిక్తత

కడప నగరంలోని నామినేషన్ కేంద్రాల వద్ద భారీ సంఖ్యలో మోహరించిన టీడీపీ శ్రేణులు.
ఇతర ప్రాంతాల నుంచి కార్యకర్తలను తీసుకొచ్చి వైఎస్సార్సీపీ అభ్యర్థులను అడ్డుకుంటున్న టీడీపీ.
వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలను పార్టీ కార్యాలయం నుంచి బయటకు వెళ్లనీయకుండా అడ్డుకున్న పోలీసులు.

గాంధీనగర్ పాఠశాల - రాళ్ల దాడులు

గాంధీనగర్ నామినేషన్ కేంద్రం వద్ద ఉద్రిక్త పరిస్థితులు.
కత్తులు, కర్రలు, రాళ్లతో వైఎస్సార్సీపీ నాయకులను వెంటాడిన టీడీపీ శ్రేణులు.
గాంధీనగర్ పాఠశాల వద్ద టీడీపీ, వైఎస్సార్సీపీ శ్రేణుల మధ్య పరస్పరం రాళ్ల దాడులు.

కోటిరెడ్డి కాలేజీ - అభ్యర్థిపై దాడి

వైఎస్సార్సీపీ అభ్యర్థి త్యాగరాజుపై టీడీపీ శ్రేణుల దాడి.
త్యాగరాజు నామినేషన్ పత్రాలను చించివేసిన టీడీపీ శ్రేణులు.
వైఎస్సార్సీపీ జిల్లా కార్యాలయం – కత్తులతో దాడి
వైఎస్సార్సీపీ జిల్లా కార్యాలయం వద్ద కత్తులతో టీడీపీ కార్యకర్తల హల్ చల్.
మాజీ కార్పొరేటర్ కుమారుడు మురాద్పై కత్తితో దాడి.

కడప – వైఎస్సార్సీపీ నేతల నిర్బంధాలు

జిల్లా పార్టీ కార్యాలయంలో వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషాలను నిర్బంధించిన పోలీసులు.
ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, మాజీ మేయర్ సురేష్బాబు, పాక సురేష్లను గృహనిర్బంధం చేసిన పోలీసులు.
మధ్యాహ్నం అంజాద్ బాషాను అదుపులోకి తీసుకున్న పోలీసులు.

కడప 29వ డివిజన్ – మహిళా అభ్యర్థికి అడ్డంకులు

వైఎస్సార్సీపీ యువజన విభాగం నేత గుంటి నాగేంద్ర తల్లి నామినేషన్ వేయడానికి వెళ్తుండగా అడ్డుకున్న టీడీపీ శ్రేణులు.
మహిళలను అడ్డుపెట్టుకుని వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డంకులు సృష్టించిన టీడీపీ.
ఈ సందర్భంగా పోలీసుల వ్యవహారశైలిపైనా తీవ్ర అభ్యంతరాలు.

కడప - పోలీసుల నోటీసులు

వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషాలకు పోలీసుల నోటీసులు.
మేయర్ అభ్యర్థి బండి దీప్తిరెడ్డి నివాసానికి వెళ్లి నోటీసులు అందజేసిన పోలీసులు.
ర్యాలీలు నిర్వహించవద్దని, కార్యకర్తలను గుంపులుగా ఉంచవద్దని ఆదేశాలు.
బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 కింద నోటీసులు జారీ.

కమలాపురం - నరేన్ రెడ్డి నిర్బంధం

వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఇన్చార్జి నరేన్ రెడ్డిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసుల ప్రయత్నం.
టీడీపీ నేతల నుంచి ముప్పు ఉందనే కారణంతో పార్టీ కార్యాలయం నుంచి తరలించేందుకు యత్నం.
పోలీసుల చర్యను తీవ్రంగా ప్రతిఘటించిన నరేన్ రెడ్డి.
అనంతరం నరేన్ రెడ్డిని అదుపులోకి తీసుకుని కమలాపురం నుంచి కడపకు తరలించిన పోలీసులు.
కమలాపురంలో ఇతర మండలాల నుంచి గుంపులుగా చేరుతున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు.
పులివెందుల — వైఎస్సార్సీపీ నేత దుకాణానికి నిప్పు
శుక్రవారం అర్ధరాత్రి వైఎస్సార్సీపీ నాయకుడికి చెందిన చికెన్ సెంటర్కు నిప్పుపెట్టిన దుండగులు.
వైఎస్సార్సీపీ నాయకుడి దుకాణంపై టీడీపీ శ్రేణుల దాడి.
శనివారం ఉదయం ఘటనాస్థలాన్ని పరిశీలించిన కడప ఎంపీ వైఎస్ అవినాష్రెడ్డి, వైఎస్ మనోహర్రెడ్డి, దుష్యంత్రెడ్డి.

పులివెందుల - ఎంపీ అవినాష్‌రెడ్డికి నోటీసులు

కడప ఎంపీ వైఎస్ అవినాష్రెడ్డికి పోలీసుల నోటీసులు.
144 సెక్షన్ అమల్లో ఉన్నందున ర్యాలీలు, ధర్నాలు నిర్వహించవద్దని ఆదేశాలు.
నోటీసులు అందజేసిన పులివెందుల అర్బన్ సీఐ పురుషోత్తంరాజు.

3. తిరుపతి జిల్లా

తిరుపతి కార్పొరేషన్ – మేయర్ అభ్యర్థి నామినేషన్ పత్రాల చించివేత

వైఎస్సార్సీపీ మేయర్ అభ్యర్థి వాసుయాదవ్ తరపున ప్రపోజర్గా నామినేషన్ వేయడానికి వెళ్లిన ఎంపీ మద్దిల గురుమూర్తి.
ఎంపీతోపాటు వెళ్లిన ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం.
నామినేషన్ కేంద్రానికి వెళ్లకుండా ఇద్దరినీ అడ్డుకున్న పోలీసులు, కూటమి శ్రేణులు.
నామినేషన్ పత్రాలను చూపిస్తున్న సమయంలో వాటిని లాక్కుని చించివేసిన టీడీపీ కార్యకర్తలు.
పోలీసుల సమక్షంలోనే నామినేషన్ పత్రాల చించివేత.
పోలీసులతో ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ సుబ్రహ్మణ్యం వాగ్వాదం.
అభ్యర్థులకు రక్షణ కల్పించడంలో పోలీసుల వైఫల్యంపై ఎంపీ గురుమూర్తి ఆగ్రహం.

తిరుపతి 7వ డివిజన్ - మల్లం రవిపై దాడి

వైఎస్సార్సీపీ అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి వెళ్తున్న మల్లం రవిపై టీడీపీ కార్యకర్తల దాడి.
పోలీసుల సమక్షంలోనే దాడి.
నామినేషన్ పత్రాలను చించివేస్తున్న వారిని అడ్డుకోకుండా మల్లం రవినే అదుపులోకి తీసుకున్న పోలీసులు.

ఎమ్మార్ పల్లి - 12వ వార్డు, 15వ వార్డు సచివాలయం

నామినేషన్ వేయడానికి వెళ్లిన వైఎస్సార్సీపీ మహిళా అభ్యర్థులు మవిత, పావనిపై దాడి.
15వ వార్డు కార్యాలయం సమీపంలో ఘటన.
మహిళల దుస్తులను చించి, విచక్షణారహితంగా దాడి చేసిన టీడీపీ శ్రేణులు. దాడిలో మహిళలకు గాయాలు.
పోలీసులు అక్కడే ఉన్నప్పటికీ దాడులను అడ్డుకోని పరిస్థితి.

ఏపీ హౌసింగ్ బోర్డు కాలనీ - 36వ వార్డు

వైఎస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థి ఇమామ్పై దాడి.
ఇమామ్ తోపాటు పలువురు కార్యకర్తలపై టీడీపీ శ్రేణుల దాడి.
గాయపడిన వైఎస్సార్సీపీ కార్యకర్తలకు ఆస్పత్రిలో చికిత్స.

సంజయ్ గాంధీ కాలనీ – 9వ వార్డు

నామినేషన్ ప్రక్రియ సందర్భంగా పోలీసుల విధులకు ఆటంకం కలిగించారనే ఫిర్యాదుపై కేసు.
మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్రెడ్డిపై తిరుపతి ఈస్ట్ పోలీసే స్టేషన్లో ఎఫ్ఐఆర్ నంబర్ 525/2026 2.

బైరాగిపట్టెడ – 15వ వార్డు

సచివాలయం వద్ద పోలీసుల విధులకు ఆటంకం కలిగించారనే కారణంతో కేసు.
భూమన అభినయ్ రెడ్డితోపాటు ఇతరులపై ఎఫ్ఐఆర్ నంబర్ 526/2026 నమోదు.
వైఎస్సార్సీపీ అభ్యర్థుల నామినేషన్లను అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోకుండా, వైఎస్సార్సీపీ నాయకులపైనే కేసులు నమోదు.

4. అన్నమయ్య జిల్లా

రాయచోటి - మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిపై దాడికి యత్నం

మదనపల్లె రోడ్డులోని మానస రెస్టారెంట్ వద్ద ఉద్రిక్తత.
వైఎస్సార్సీపీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి జిన్నా షరీఫ్పై టీడీపీ శ్రేణుల దాడికి యత్నం.
దాడిలో జిన్నా షరీఫ్ కారు ధ్వంసం.
జిన్నా షరీఫ్ను సంబేపల్లి పోలీస్ స్టేషన్కు తరలించిన పోలీసులు.
సంబేపల్లి పోలీస్ స్టేషన ను చుట్టుముట్టిన టీడీపీ శ్రేణులు.
అక్కడి నుంచి కలకడకు, అనంతరం గుర్రంకొండకు షరీఫ్ తరలింపు.
మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్రెడ్డిని రాయచోటి పట్టణంలోకి రానీయకుండా అడ్డుకున్న పోలీసులు.
పుంగనూరు – నామినేషన్ పత్రాలు లాక్కుని అరాచకం
పుంగనూరు నామినేషన్ కేంద్రం వద్ద ఉద్రిక్త పరిస్థితులు.
వైఎస్సార్సీపీ తరపున 9వ వార్డుకు నామినేషన్ వేయడానికి వచ్చిన ఎస్. ఎం. నయాజ్, ఆయన సతీమణిని అడ్డుకున్న టీడీపీ శ్రేణులు.
నామినేషన్ పత్రాలను లాక్కెళ్లిన టీడీపీ కార్యకర్తలు.
టీడీపీ నేత సుహైలాఖాన్ దాడి చేసి నామినేషన్ పత్రాలు లాక్కున్నారని నయాజ్ వ్యాఖ్య.
ఘటనను నిరసిస్తూ బైఠాయించిన నయాజ్ దంపతులు.
ప్రేక్షకపాత్ర వహించిన పోలీసులు.

రాజంపేట

ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి నివాసం వైపు దాడికి వెళ్తున్న టీడీపీ శ్రేణులను అడ్డుకున్న పోలీసులు.

5. కర్నూలు జిల్లా

కర్నూలు విజయ డెయిరీ చైర్మన్ నిర్బంధం

విజయ డెయిరీ చైర్మన్ ఎస్వీ జగన్మోహన్రెడ్డిని నిర్బంధించిన పోలీసులు.
ఆళ్లగడ్డలో బంధువు అంత్యక్రియలకు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు.
ఎన్నికల నామినేషన్ల సమయంలో వైఎస్సార్సీపీ నేతలను లక్ష్యంగా చేసుకుని నిర్బంధాలు.

6. నంద్యాల జిల్లా

ఆళ్లగడ్డ - భారీ పోలీసు బందోబస్తు

ఆళ్లగడ్డలో 144 సెక్షన్ అమలు. 200 మందికి పైగా పోలీసులతో భారీ బందోబస్తు.

7. నెల్లూరు జిల్లా

నెల్లూరు కార్పొరేషన్ – నామినేషన్లకు అడ్డంకులు

వైఎస్సార్సీపీ మేయర్ అభ్యర్థి ఆనం విజయ్కుమార్రెడ్డి ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.
పోలీసుల నుంచి అవసరమైన పత్రాలు పొందేందుకు వెళ్తే నామినేషన్ వేయవద్దంటూ బెదిరింపులు.
కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా తప్పించుకుంటున్న రెవెన్యూ అధికారులు.
వైఎస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థులపై అక్రమ కేసులు నమోదు.
కొందరు అభ్యర్థులను తీసుకెళ్తున్న పోలీసులు.
అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న అధికారులు.

8. ప్రకాశం జిల్లా

అద్దంకి – నామినేషన్ కేంద్రం వద్ద ఆంక్షలు

మున్సిపల్ కార్యాలయం చుట్టూ భారీగా పోలీసు బందోబస్తు.
కార్యాలయానికి 100 మీటర్ల దూరంలో భారీ గేట్ల ఏర్పాటు.
పట్టణంలోని పదుల సంఖ్యలో దుకాణాల మూసివేత.
ముందస్తు సమాచారం లేకుండా పట్టణానికి వచ్చిన గ్రామీణ ప్రజలకు ఇబ్బందులు.

9. చీమకుర్తి - టీడీపీలో అసమ్మతి

మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఎంపికపై టీడీపీలో విభేదాలు.

మాజీ వైస్ చైర్మన్ కందిమల్ల గంగాధరరావు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధం. అభ్యర్థి ఎంపికపై ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ కు సొంత పార్టీ శ్రేణుల నుంచి ఒత్తిడి.

10. అనంతపురం:

- స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ నేతల బరితెగింపు. టీడీపీ నేతల ఒత్తిడితో ఎడాపెడా రిజర్వేషన్లు మారుస్తున్న అధికారులు. మంత్రి పయ్యావుల కేశవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉరవకొండ నియోజకవర్గం లో బయటపడ్డ బాగోతం. కూడేరు ఎంపీపీ స్థానం అన్ రిజర్వుడ్ మహిళ కు కేటాయింపు. ఎంపీపీ స్థానం కోసం టీడీపీ నేతల అడ్డదారులు. అన్రి రిజర్వుడ్ మహిళ గా ఉన్న చోళసముద్రం ఎంపీటీసీ స్థానాన్ని ఎస్సీ మహిళకు మార్పు. ఎస్సీ మహిళకు కేటాయించిన కొర్రకోడు ఎంపీటీసీ స్థానాన్ని అన్ రిజర్వుడ్ మహిళకు మార్పు చేసిన అధికారులు.

దాడులు, నిర్బంధాలు, నామినేషన్ల అడ్డగింత

వైయస్ఆర్ జిల్లా:

- పులివెందులలో కాల్పులు.. వైయస్ఆర్సీపీ నేతలు, కార్యకర్తలపై పోలీసుల దాష్టీకం. నామినేషన్ వేసేందుకు వచ్చిన వైయస్ఆర్సీపీ కౌన్సిలర్లపై లాఠీచార్జ్. వైయస్ఆర్సీపీ నేతల వాహనాలు ధ్వంసం చేసిన పోలీసులు, టియర్ గ్యాస్ ప్రయోగం, గాల్లోకి పోలీసుల కాల్పులు. నామినేషన్ వేసేందుకు వచ్చిన వైయస్ఆర్సీపీ కౌన్సిలర్లను అడ్డుకున్న పోలీసులు. ఎంపీ అవినాష్‌రెడ్డి సహా నేతలను అడ్డుకున్న పోలీసులు. నామినేషన్ సెంటర్ దగ్గర వేటకొడవళ్లు, రాడ్లతో నామినేషన్ సెంటర్ కు టీడీపీ గూండాలు. వైయస్ఆర్సీపీ అభ్యర్థులపై దాడి చేసేందుకు టీడీపీ గూండాల యత్నం. చిత్రీకరిస్తున్న మీడియాపై టీడీపీ గూండాల దాడి. టీడీపీ గూండాలను మాత్రం అడ్డుకోని పోలీసులు
- రాజంపేటలో పోలీసుల సాక్షిగా టీడీపీ గుండాల దౌర్జన్యాలు. నామినేషన్లు వేయనివ్వకుండా అడ్డుకోవడమే కాకుండా, వైఎస్సార్ సీపీ నాయకులపై దాడులు. టీడీపీ ఇంచార్జ్ చామర్తి జగన్ మోహన్ రాజుతో పాటు టీడీపీ నాయకులు పెద్ద సంఖ్యలో మున్సిపల్ కార్యాలయంలో తిష్ట వేసినా ఏమిచేయలేని నిస్సహాయ స్థితిలో డీఎస్పీ వెంకట రాముడు.
- రాజంపేటలో వైఎస్సార్సీపీ చైర్మన్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన నడిగడ్డ రేష్మ పై దాడి. నామినేషన్ వేసి బయటకు రాగానే దాడికి దిగిన టీడీపీ మూకలు. నడిగడ్డ రేష్మ తండ్రి నడిగడ్డ ఇమాంపై మూకుమ్మడిగా విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డ టీడీపీ గుండాలు.టీడీపీ గుండాలు హత్యాయనానికి పాల్పడటంతో తీవ్రంగా గాయపడ్డ వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుండు మల్లికార్జున రెడ్డి
- ఎమ్మెల్యే ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి వైఎస్సార్సీపీ అభ్యర్థులతో నామినేషన్లు వేయించేందుకు వచ్చే తరుణంలో మున్సిపల్ కార్యాలయానికి అతి సమీపంలో పోలీసుల సమక్షంలోనే వైఎస్సార్ సీపీ శ్రేణులపై రాళ్లతో దాడి.
- రాజంపేట శాసనసభ్యులు ఆకే పాటి అమర్నాథ్ రెడ్డి గారి పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేసిన టీడీపీ గూండాలు. ఎమ్మెల్యే ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి ఇంటి పైకి దాడికి వెళుతున్న టీడీపీ గుండాలను అడ్డుకుంటున్న పోలీసులు.

ఆకేపాటి భవన్ వద్ద ఎమ్మెల్యే వాహనాన్ని ధ్వంసం చేసిన టీడీపీ అల్లరి మూకలు

- కడప 17వ వార్డుకు పోటీగా నామినేషన్ వేయటానికి వెళ్ళిన వైయస్ఆర్సీపీ బీసీ మహిళా నాయకురాల నామినేషన్ పత్రాలు చించేసిన టీడీపీ నాయకులు
- కడపలో అరాచకంపై ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ వద్దకు వైఎస్సార్సీపీ మేయర్ అభ్యర్థి బండి దీప్తి రెడ్డి. కార్పొరేటర్ అభ్యర్థులతో కలిసి ఎస్పీని కలిసిన వైఎస్సార్సీపీ అభ్యర్థులు. మేయర్ అభ్యర్థి ఇంటిపై దాడి. కార్పొరేటర్ అభ్యర్థులు, బంధువులపై కత్తిపోట్లు, రాళ్ళ దాడిని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లిన వైఎస్సార్సీపీ అభ్యర్థులు
- కడప గాంధీ నగర నామినేషన్ సెంటర్ వద్ద వైఎస్సార్సీపీ అభ్యర్థి గుంటి నాగేంద్ర పై దాడి. నామినేషన్ పత్రాలు చింపివేత
- కమలాపురం నగర పంచాయతీ కార్యాలయం వద్ద గుంపులు గుంపులు గా మోహరించిన టీడీపీ మూకలు. ఇతర మండలాల టీడీపీ వ్యక్తులు మోహరింపు
- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను అసభ్యపదజాలంతో రెచ్చగొట్టేలా దూషించిన కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి భర్త శ్రీనివాసరెడ్డి. దమ్ముంటే ఏనాకొడుకు అయినా నామినేషన్ వేయమను చూద్దాం అంటూ ప్రగల్భాలు..
- మైదుకూరులో నామినేషన్ లో పాల్గొనడానికి వెళ్తున్న రఘురామిరెడ్డిని అడ్డుకున్న పోలీసులు అక్కడే రోడుమీద నిరసన తెలిపిన వైయస్ఆర్సీపీ శ్రేణులు.
- *మైదుకూరు మున్సిపల్ కార్యాలయంలోనికి మూకుమ్మడిగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తో సహా వచ్చి వైసీపీ నేతలపై దాడి చేసి, నామినేషన్ పత్రాలను బలవంతంగా లాక్కొని చింపేసిన టీడీపీ నాయకులు. ముందుగా నామినేషన్ వేసిన వైసీపీ అభ్యర్థులవి సైతం చింపిన టిడిపి గుండాలు.

తిరుపతి జిల్లా

- నామినేషన్ వేయడానికి వెళ్లిన తిరుపతి వైసీపీ మేయర్ అభ్యర్థి వాసు యాదవ్, తిరుపతి ఎంపీ గురుమూర్తి, MLC సిపాయి సుబ్రమణ్యం పై దాడి. నామినేషన్ వేయడానికి వెళ్లిన తిరుపతి వైసీపీ మేయర్ అభ్యర్థి వాసు యాదవ్ ను ROని కలవినివ్వకుండా ఆఫీస్ బయటే మధ్యానం మూడు గంటలవారు ఆపి టైమ్ ఐపోయింది అంటూ పంపించేసిన పోలీసులు తిరుపతి మేయర్ అభ్యర్థి వాసు యాదవ్, తిరుపతి ఎంపీ గురుమూర్తి గారు మాకు ప్రొటెక్షన్ ఇవ్వండి అని తిరుపతి ఎస్పీకి, DSPకి పలు సార్లు ఫోన్ చేసిన పట్టించుకొని పరిస్థితి.
- తిరుపతిలో అయ్యప్పస్వామి మాలలో ఉన్న 1వ వార్డు వైయస్ఆర్సీపీ అభ్యర్థి కుప్పయ్యను దారుణంగా కొట్టి నామినేషన్ పత్రాలు చింపేసిన కూటమి రౌడీలు తిరుపతిలో వైసీపీ 3వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి ఉమా యాదవ్ నామినేషన్ పత్రాలు చింపేసి కొట్టి బయటకు పంపిన కుటమి రౌడీలు. మహిళ అని కూడా చూడకుండా అమానుష దాడి
- **తిరుపతి:** బైరాగిపట్టెడ 10వ డివిజన్ కార్పొరేటర్ సాహితీ చైతన్య పై దాడి చేసిన టీడీపీ గూండాలు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పై దాడి చేసిన టీడీపీ నాయకులు. అతి కష్టం మీద లోపలికి వెళ్ళి నామినేషన్ దాఖలు చేసిన సాహితీ చైతన్య

అన్నమయ్య జిల్లా

పుంగనూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో కొనసాగుతున్న టీడీపీ నేతలు దౌర్జన్యాలు. నామినేషన్ వేసేందుకు వెళ్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అడ్డుకుని దాడి. నామినేషన్ పత్రాలు చించివేత

ప్రకాశం జిల్లా

- దర్శిలో ఉద్రిక్తత..వైఎస్ఆర్సిపి నామినేషన్లను అడ్డుకొని అభ్యర్థులపై దాడులు చేసిన టిడిపి నేతలు. భారీ జన సందోహంతో నామినేషన్ కేంద్రాల వైపు బయలుదేరిన ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి. దర్శి టవర్ సెంటర్ లో ఎమ్మెల్యే బూచేపల్లి ని అడ్డుకున్న పోలీసులు
- దర్శిలో టీడీపి గుండాల బరితెగింపు. పోలీసుల వలయంలో వెళ్తున్న వైయస్సార్సీపీ చైర్మన్ అభ్యర్థి వెంకటరెడ్డిపై దాడి. పోలీసుల బందోబస్తు మధ్యనే దాడి నామినేషన్ లు వేయనీయకుండా దాడులు
- దర్శి టిడిపి ఇంచార్జీ గొట్టిపాటి లక్ష్మి చిన్న మామ కడియాల రమేష్ తోడ గూడుతూ టిడిపి గుండాలను రెచ్చగొడుతున్నాడు..

పల్నాడు జిల్లా

- గురజాల నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ చైర్మన్ అభ్యర్థి, కౌన్సిలర్స్ అభ్యర్థుల నామినేషన్ వేయనీయకుండా అడ్డుకున్న పోలీసులు, అధికార పార్టీ కూటమి గూండాలు..
- దాచేపల్లిలో నామినేషన్ వేయడానికి మరోసారి ప్రయత్నించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు. నామినేషన్ సెంటర్‌కు 500 మీటర్ల దూరంలోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులపై దాడికి ప్రయత్నించిన తెలుగుదేశం నాయకులు.
- మహిళల చేతుల్లో నామినేషన్ పత్రాలు తీసుకుని చించేసిన తెలుగుదేశం నాయకులు. జాతీయ రహదారిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా. లారీ చార్జీ చేసిన దాచేపల్లి సీఐ
- గురజాలలో వైయస్ఆర్సీపీ అభ్యర్థుల నుండి నామినేషన్ పత్రాలను లాక్కొని చించివేసిన టిడిపి, జనసేన గూండాలు. వైఎస్సార్సీపీ మహిళ అభ్యర్థులపై దాడి చేసి గాయపరిచి నామినేషన్ల పత్రాలు చించివేత.

నామినేషన్లు వేయనివ్వరా? అలాంటప్పుడు ఎన్నికలు ఎందుకు?

- **పులివెందులలో వైయస్ఆర్‌సీపీ శ్రేణులపై లాఠీచార్జి, టియర్ గ్యాస్ ప్రయోగం**
- **పోలీసుల తీరుపై ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డి ఆగ్రహం**

పులివెందుల: మున్సిపల్ కార్యాలయానికి కేవలం 100 మీటర్ల దూరంలో ఉన్న వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జి చేసి, టియర్ గ్యాస్ ప్రయోగించడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని కడప ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి వెళ్తే లాఠీ దెబ్బలు, రాళ్ల దాడులు ఎదుర్కోవాలా? ఎన్నికల సంఘం అసలు ఉన్నట్టా, లేనట్టా? అంటూ నిలదీశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహించడం ఎందుకని ప్రశ్నిస్తూ, ఎన్నికల సంఘం తక్షణమే మేల్కొని అభ్యర్థుల నామినేషన్ హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. పులివెందులలో నామినేషన్లు వేసేందుకు వెళ్లిన వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులు, కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జి చేసి, టియర్ గ్యాస్ ప్రయోగించడంతో పాటు గాల్లోకి కాల్పులు జరపడంతో పోలీసుల తీరుకు నిరసనగా కడప ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డి రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టి, అక్కడే మీడియాతో మాట్లాడారు. మీడియాతో వైయస్ అవినాష్‌రెడ్డి ఏమన్నారంటే..



పోలీసుల హామీని నమ్మి వస్తే నామినేషన్లకు అడ్డంకులా?

"డీఐజీ, ఎస్పీ, డీఎస్పీలను సంప్రదిస్తే మధ్యాహ్నం 1.30 గంటలకు రండి.. మీ అభ్యర్థులందరితో నామినేషన్లు వేయిస్తాం, ఎలాంటి ఇబ్బందీ ఉండదని చెప్పారు. వాళ్లు చెప్పిన మాటను నమ్మి మా అభ్యర్థులతో వస్తే, ఈరోజు వద్దు.. రేపు రండి అంటున్నారు. ఈరోజు మాకు నామినేషన్లు వేసే హక్కు ఎందుకు లేదు? పోలీసులే హామీ ఇచ్చి, మళ్లీ మాట తప్పడం ఏమిటి? మున్సిపల్ కార్యాలయం wఎదుట వందలాది మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నా వారిని అడ్డుకోరు. మేము 100 మీటర్ల దూరంలో ఉంటే మా కార్యకర్తలపై లాఠీచార్జి చేసి, టియర్ గ్యాస్ ప్రయోగిస్తారు. ఇదెక్కడి న్యాయం? అభ్యర్థులకు నామినేషన్లు వేసే హక్కును ఎందుకు అడ్డుకుంటున్నారు?.

తుపాకులు గురిపెట్టడం ఏమిటి?

మున్సిపల్ కార్యాలయం ఎదుట టీడీపీ కార్యకర్తలు ఉంటే పోలీసులు వారి జోలికి వెళ్లరు. మేము 100 మీటర్ల దూరంలో ఉంటే మాత్రం డీఎస్పీ ఏకే47 తుపాకీ గురిపెట్టి మా మీదకు వస్తారు. టీడీపీ శ్రేణుల వద్ద వేటకొడవళ్లు, కత్తులు, కర్రలు, ఇనుప రాడ్లు, రాళ్లు ఉన్నా పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? నామినేషన్లు వేయడానికి వచ్చిన మా అభ్యర్థుల పత్రాలను లాక్కొని చించేస్తున్నారు. రిటర్నింగ్ అధికారికి ఇచ్చిన తర్వాత కూడా పత్రాలను తీసుకుంటున్నారు. మరి అధికారులు, పోలీసులు తమ బాధ్యతలను నిర్వహిస్తున్నారా? లేక అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారా?

ఎన్నికల సంఘం మేల్కొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్లు వేయాలంటే లాఠీ దెబ్బలు తినాలా? టియర్ గ్యాస్ ప్రయోగాన్ని ఎదుర్కోవాలా? రాళ్ల దాడులకు గురికావాలా? ఎన్నికల సంఘం అసలు ఉన్నట్టా, లేనట్టా? ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగితే ఒక్క మున్సిపాలిటీలోనైనా, ఒక్క కౌన్సిలర్ స్థానంలోనైనా గెలుస్తామనే నమ్మకం కూటమి ప్రభుత్వానికి లేదనే విధంగా ఈ పరిణామాలు కనిపిస్తున్నాయి. పోలీసులను అడ్డుపెట్టుకుని ఎన్నికలను ప్రభావితం చేసే ప్రయత్నాలను ఆపాలి. ఎన్నికల సంఘం తక్షణమే జోక్యం చేసుకుని, నామినేషన్లు వేసే ప్రతి అభ్యర్థికి రక్షణ కల్పించాలి. ఉద్రిక్త పరిస్థితులు ఉన్నప్పటికీ ఓటర్లు ముందుకు వచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.

వాళ్లు కిరాయి రౌడీలు కాదు

- **లైసెన్స్‌డ్ సెక్యూరిటీ ఏజన్సీకి చెందిన వ్యక్తులు**
- **అన్ని రకాల ప్రభుత్వ అనుమతులున్నాయి**
- **రెండు వరుస దాడులతో ప్రాణరక్షణ కోసం పెట్టుకున్నాం**
- **రాయచోటి వైయస్సార్‌సీపీ మున్సిపల్ అభ్యర్థి జిన్నా షరీఫ్**

రాయచోటి: రాయచోటి మున్సిపల్ ఎన్నికల్లో వైయస్సార్‌సీపీ అభ్యర్థి జిన్నా షరీఫ్‌పై టీడీపీ గూండాలు ఈ ఉదయం దాడిచేశారు, దాడిచేసిన సమయంలో కారును కూడా ధ్వంసంచేశారని, షరీఫ్‌ను చంపేందుకు ప్రయత్నించారని షరీఫ్ కుటుంబం ఆగ్రహం వ్యక్తంచేస్తోంది. పార్టీ అభ్యర్థిని కాపాడాల్సిన పోలీసులు, ఆయన భద్రతను పూర్తిగా గాలికి వదిలేశారని వాపో యింది. వరుసగా రెండురోజుల్లో షరీఫ్‌ను చంపేందుకు టీడీపీ గూండాలు ప్రయత్నిం చారన్నారు. పోలీసులు, అధికార పార్టీ నాయకులు కుమ్మక్కుకావడంతో, ప్రాణ రక్షణ కోసం అన్ని రకాల అనుమతులు ఉన్న ప్రైవేటు ఏజెన్సీని ఆశ్రయించామని షరీఫ్ కుటుంబీకులు వెల్లడించారు. అన్నిరకాల అనుమతులు ఉన్నాయి కాబట్టే, వారి విమాన ప్రయాణానికి ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాలేదని, చట్టపరమైన అనుమతులు ఉన్నాయి కాబట్టే, వారి వెపన్స్ తెచ్చుకోవడానికి అనుమతులు కూడా ఇచ్చారని తెలిపారు. ఈ ఉదయం జిన్నా షరీఫ్‌పై టీడీపీ గూండాలు దాడులు చేసి, హత్యాయత్నంచేసే సమయంలో అక్కడకు వచ్చిన పోలీసులు, షరీఫ్‌ను, అతని ప్రైవేటు భద్రతా సిబ్బందిని అదుపులోకి తీసుకున్నారని, వెంటనే తెలుగుదేశం మీడియాకు చెందిన మీడియా వారిని కిరాయి గూండాలుగా చిత్రీ కరించే ప్రయత్నం మొదలుపెట్టిందన్నారు. పాత కేసుల్లో జప్తయిన తుపాకులను, ఈ ప్రైవేటు భద్రతా సిబ్బందివిగా చూపించే ప్రయత్నం జరుగుతోందన్నారు. కుట్రలు చేసి, తప్పుడు కేసుల్లో ఇరికించి, జిన్నా షరీఫ్‌ను ఎన్నికలకు దూరంచేయాలనే ఆలోచన చేస్తున్నారన్నారు. దీనిపై విచారణ చేయాలని, న్యాయపరమైన చర్యలకూ సిద్ధం అవుతామన్నారు. తప్పుడు ప్రచారాలు చేసే మీడియా సంస్థలపైనా కోర్టుల ద్వారా చర్యలకు దిగుతామన్నారు.

రాయచోటిలో వైయస్ఆర్‌సీపీ చైర్మన్ అభ్యర్థి జిన్నా షరీఫ్‌పై దాడికి యత్నం

రాయచోటిలో వైయస్ఆర్‌సీపీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి జిన్నా షరీఫ్‌పై దాడికి యత్నం జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మదనపల్లి రోడ్డులోని మానస రెస్టారెంట్ వద్ద ఆయన కారును ధ్వంసం చేసినట్లు పేర్కొన్నాయి. అనంతరం పోలీసులు జిన్నా షరీఫ్‌ను సంబేపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించగా, స్టేషన్‌ను టీడీపీ శ్రేణులు చుట్టుముట్టడంతో ఉద్రిక్తత నెలకొన్నట్లు సమాచారం. మరోవైపు మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిని రాయచోటిలోకి రాకుండా అడ్డుకునేందుకు పట్టణ రింగ్‌రోడ్డు వద్ద టీడీపీ కార్యకర్తలు మోహరించినట్లు వైయస్ఆర్‌సీపీ వర్గాలు ఆరోపించాయి. ఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసుకునేలా పోలీసులు భద్రత కల్పించాలని పార్టీ నేతలు కోరారు.

స్థానిక ఎన్నికలు ప్రజాస్వామ్యానికి అగ్ని పరీక్ష

- ప్రభుత్వం, పోలీసులు, ఎన్నికల సంఘం కుమ్మక్కు
- టీజేఆర్ సుధాకర్ బాబు తీవ్ర ఆగ్రహం
- పోలీసుల కళ్లెదుటే టీడీపీ గూండాల దాడులు, రౌడీయిజం
- ఎన్నికల అధికారుల చేతుల్లోంచి నామినేషన్ పత్రాలు లాక్కెళ్తున్నవైనం
- వైఎస్సార్సీపీ అభ్యర్థులపై దాడులు చేస్తున్నా పోలీసుల చోద్యం
- వీడియో ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా పట్టించుకోని ఎన్నికల సంఘం
- అరాచకాలను ఆధారాలతో సహా చూపించిన సుధాకర్ బాబు



తాడేపల్లి: పోలీసులు కళ్లెదుటే వైఎస్సార్సీపీ అభ్యర్థులపై టీడీపీ గూండాలు దాడులు చేసి నామినేషన్ పత్రాలు లాక్కుని చింపుతుంటే, ఎన్నికల అధికారుల చేతుల్లోంచి పేపర్లు లాక్కుని పోతున్న పరిస్థితులు చూస్తుంటే.. అసలు రాష్ట్రంలో ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఎన్నికలు జరుగుతున్నాయా లేక చంద్రబాబు నాయుడు డైరెక్షన్‌లో జరుగుతున్నాయా అనే అనుమానం కలుగుతోందని వైఎస్సార్సీపీ ఎస్ఈసీ రాష్ట్ర అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్ బాబు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అభ్యర్థులతో కలిసి వైఎస్సార్సీపీ ఎంపీలు స్వయంగా రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలు ఇస్తున్నప్పటికీ, ఎన్నికల అధికారులు వాటిని స్వీకరించకుండా కావాలనే కాలయాపన చేస్తూ, టీడీపీ నాయకుల ఆదేశాల మేరకు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ అండతో పోలీసు శాఖ పూర్తిగా పచ్చ కండువా కప్పుకుని, ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కి అధికార పార్టీకి పంత పాడుతుండటం ఈ కుమ్మక్కు రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. తిరుపతి, కడప, రాయచోటి, పొన్నూరు, ధర్మవరం, పులివెందుల తదితర ప్రాంతాలలో వైఎస్సార్సీపీ నాయకులు, అభ్యర్థులపై కత్తులు, కర్రలు, రాళ్లతో దాడి చేసి రక్తపాతం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. వైఎస్సార్సీపీ లోక్‌సభాపక్ష నేత మిథున్ రెడ్డి కాన్వాయ్‌పై, ఆయన సెక్యూరిటీ సిబ్బందిపై దాడులే ఇందుకు నిదర్శనమన్నారు.

చంద్రబాబుకు సవాల్.. :

పోలీసులను అడ్డం పెట్టుకుని లోకేష్‌ను హీరోగా చూపించే ప్రయత్నం జరుగుతోంది. నాయకత్వం అనేది ప్రచార ఎలివేషన్లతోనో, అధికార యంత్రాంగం అండతోనో రాదు. ప్రజలతో సంబంధాలు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజాస్వామ్య విలువల పట్ల నిబద్ధత ద్వారా నాయకత్వం నిరూపించుకోవాలి. పంజాబ్, ఢిల్లీ, కర్ణాటక నుంచి గూండాలను తీసుకొచ్చారంటూ వైఎస్సార్సీపీపై ఆరోపణలు చేస్తున్న చంద్రబాబు నాయుడు, ఆ ఆరోపణలకు ఆధారాలు చూపించాలి. ఆ వ్యక్తులు ఎవరు? వారి పేర్లు ఏమిటి? వారు ఏ ఘటనల్లో పాల్గొన్నారు? అన్న వివరాలను ప్రజల ముందు పెట్టాలి. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తూ అసలు దాడుల నుంచి ప్రజల దృష్టిని మళ్లించకూడదు.

వైఎస్సార్సీపీ నాయకులను అక్రమంగా అర్ధరాత్రి హౌస్ అరెస్టులు చేయడం, పిడి యాక్టు బనాయించడం, పాత కేసులపై బైండోవర్లు చేయడం ద్వారా పోలీసు వ్యవస్థ పూర్తిగా టీడీపీకి తొత్తుగా మారిందని విమర్శించారు. నిష్పక్షపాతంగా స్వేచ్ఛా వాతావరణంలో ఎన్నికలు జరిగితే గెలిచే పరిస్థితి ఉండదనే భయంతోనే చంద్రబాబు రక్తపాతం సృష్టిస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

ఇదేనా చంద్రబాబు మార్కు కేస్ స్టడీ? :

పుంగనూరులో ఎంపీ మిథున్ రెడ్డి గారి కాన్వాయ్‌పై జరిగిన దాడి విషయంలో డీఐజీ కోయ ప్రవీణ్, అన్నమయ్య జిల్లా ఎస్పీ చేస్తున్న వాదనలకు వీడియాల్లో కనిపిస్తున్న వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నాయి. మిథున్ రెడ్డి గారు తన అభ్యర్థులతో కలిసి నామినేషన్ల కోసం వెళ్లినప్పుడు, దాడి ఘటనలో గాయాలైన పరిస్థితుల్లో కూడా నామినేషన్ పత్రాలు స్వీకరించాలని రిటర్నింగ్ అధికారిని బతిమాలుకోవాల్సి వచ్చిందంటే ఇంతకంటే దురదృష్టకరమైన పరిస్థితి ఏముంటుంది? ఒక లోక్‌సభ సభ్యుడే నామినేషన్ పత్రాలు స్వీకరించాలని వేడుకోవాల్సి వస్తే సామాన్య అభ్యర్థుల పరిస్థితి ఏమిటి? ఎంపీ భద్రతా సిబ్బందిపైనే దాడులు జరిగినట్లు ఆరోపణలు వస్తున్నా, దాడికి పాల్పడినవారిని గుర్తించి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? దాడికి సంబంధించిన వాస్తవాలను వెల్లడించకుండా బాధితులపైనే ఆరోపణలు చేయడం సరైంది కాదు. ధ్వంసమైన కార్లలో మద్యం బాటిళ్లు ఉన్నాయంటూ ప్రచారం చేస్తున్నారు. కార్లు బోల్తా పడినా మద్యం బాటిళ్లు నిటారుగా నిలబడ్డాయట! ఇదేనా చంద్రబాబు మార్కు కేస్ స్టడీ? రాయచోటిలో వైఎస్సార్సీపీ కార్యాలయంపై దాడి చేసి, వాహనాలను ధ్వంసం చేసి, పెట్రోల్‌తో నిప్పంటించారు. వాహనాలను కర్రలతో కొడుతూ, పెట్రోల్ పోస్తున్నట్లు కనిపిస్తున్న దృశ్యాలపై విచారణ జరపాలి. వైఎస్సార్సీపీ కార్యాలయానికి, వాహనాలకు నిప్పు పెట్టినవారు ఎవరు? వారిని గుర్తించడానికి పోలీసులకు ఉన్న ఇబ్బంది ఏమిటి? రాయచోటిలో జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి దాడికి పాల్పడినవారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

ఎంపీ చేతుల్లోంచి నామినేషన్ పత్రాలు లాక్కోవడమేంటి?:

తిరుపతిలో ఎంపీ గురుమూర్తి గారు అభ్యర్థి నామినేషన్ పత్రాలు సమర్పించేందుకు వెళ్లినప్పుడు, ఆయన చేతుల్లోని పత్రాలను లాక్కుని చించివేశారు. ఒక దళిత ఎంపీ తన పార్టీ అభ్యర్థి నామినేషన్ ప్రక్రియలో పాల్గొనడానికి వెళ్లినప్పుడు అడ్డంకులు సృష్టించడం, ఆయన చేతిలోని పత్రాలను లాక్కునే పరిస్థితి ఏర్పడటం దుర్మార్గం. కడపలో కత్తులు, కర్రలు, రాళ్లతో దాడులు జరిగినట్లు, అభ్యర్థులు, పార్టీ నాయకులు గాయపడినట్లు ఎన్నో ఫిర్యాదులిచ్చాం. పులివెందులలో నామినేషన్ ప్రక్రియను అడ్డుకోవడంతో పరిస్థితి కాల్పుల వరకు వెళ్లింది. ఈ ఘటనలన్నింటిపై పోలీసులు పూర్తి వివరాలు వెల్లడించాలి. గురజాల, మాచర్ల, పిడుగురాళ్ల, దాచేపల్లి ప్రాంతాల్లో వైఎస్సార్సీపీ నాయకులను గృహనిర్బంధం చేశారు. కొందరిని అర్ధరాత్రి అదుపులోకి తీసుకున్నారు. పాత కేసులు, బైండోవర్ చర్యల పేరుతో అభ్యర్థులను భయపెట్టి నామినేషన్లకు దూరం చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ చర్యలకు సంబంధించిన చట్టపరమైన కారణాలను పోలీసులు వెల్లడించాలి.

కోయ ప్రవీణ్‌ని ఎన్నికల బాధ్యతల నుంచి తప్పించాలి:

అభ్యర్థులు నామినేషన్లు సమర్పించడానికి వెళ్తున్నప్పుడు వారిని అడ్డుకోవడం, దాడులు చేయడం, ఆ తరువాత వారినే నిర్బంధించడం ప్రజాస్వామ్యమా? దాడి చేసినవారు ఎవరైనా సరే వారిని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పోలీసులదే. వైఎస్సార్సీపీ అభ్యర్థులకు ఒకరికి మాత్రమే ప్రవేశం అంటూ ఆంక్షలు విధిస్తూ, టీడీపీకి చెందినవారు వందల సంఖ్యలో ప్రవేశిస్తున్నారనే ఫిర్యాదులపై కూడా విచారణ జరగాలి. ఒకే ఎన్నికలో రెండు పార్టీలకు రెండు రకాల నిబంధనలు ఎలా ఉంటాయి? ఎన్నికల కేంద్రాల్లో సమానత్వం పాటించకపోతే ఎన్నికల ప్రక్రియపై నమ్మకం ఎలా కలుగుతుంది?

కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్‌తో పాటు చిత్తూరు, అన్నమయ్య, కడప, తిరుపతి, పల్నాడు జిల్లాల్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పోలీసు అధికారుల పాత్రపై విచారణ జరపాలి. పక్షపాతం లేదా నిర్లక్ష్యం ఉన్నట్లు తేలిన అధికారులను ఎన్నికల బాధ్యతల నుంచి తక్షణమే తప్పించాలి. పోలీసులు చట్టం ప్రకారం పనిచేయాలి. అధికార పార్టీకి చెందినవారిపై ఒక విధంగా, ప్రతిపక్షంపై మరో విధంగా వ్యవహరించకూడదు. ఎన్నికల కేంద్రాల వద్ద భద్రత, నామినేషన్ల స్వీకరణ, అభ్యర్థుల స్వేచ్ఛ వంటి అంశాలపై ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలి. ప్రతి ఫిర్యాదుపై తీసుకున్న చర్యలను ప్రజలకు తెలియజేయాలి.

పోలీసులను రాజకీయాలకు దూరంగా ఉంచండి:

చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్‌కు మేము చెబుతున్నది ఒక్కటే. మీ పాలనపై మీకు నమ్మకం ఉంటే పోలీసు వ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచండి. ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలకు తావివ్వకండి. ప్రతి అభ్యర్థికి నామినేషన్ వేసే అవకాశం కల్పించండి. దాడులకు పాల్పడినవారిపై చర్యలు తీసుకోండి. ప్రజలు తమకు నచ్చిన అభ్యర్థికి స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణాన్ని కల్పించండి. నామినేషన్లు వేయనివ్వకపోతే ఎన్నికలు ఎందుకు నిర్వహిస్తున్నట్లు? అభ్యర్థులను భయపెట్టి, నామినేషన్ పత్రాలను లాక్కొని, దాడులు చేసి, ఆ తరువాత ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని చెప్పడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. రాష్ట్ర ఎన్నికల సంఘం తక్షణమే జోక్యం చేసుకుని అన్ని ఘటనలపై విచారణ జరపాలి. ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలని టీజేఆర్ సుధాకర్ బాబు డిమాండ్ చేశారు.

డీఐజీ కోయ ప్రవీణ్‌ని తక్షణం సస్పెండ్ చేయాలి

- రాయలసీమలో రక్తపాతానికి ఆయన తీరే కారణం : మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ఫైర్

అనంతపురం: స్థానిక ఎన్నికల సందర్భంగా రాయలసీమ వ్యాప్తంగా జరుగుతున్న హింసాత్మక ఘటనలకు కారణమైన కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్‌పై రాష్ట్ర ఎన్నికల సంఘం, గవర్నర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ డిమాండ్ చేశారు. అనంతపురంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బైండోవర్ కేసులు, రౌడీషీట్ల పేరుతో బెదిరిస్తూ, ఏకగ్రీవాలకు ఒప్పుకోవాలని ప్రతిపక్ష వైఎస్సార్సీపీ అభ్యర్థులపై



పోలీసులు ఒత్తిడి తెస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప, రాయచోటి, పుంగనూరు, ధర్మవరం, కర్నూలు ప్రాంతాల్లో జరుగుతున్న పరిణామాలపై ఎన్నికల సంఘం తక్షణమే దృష్టి సారించాలని కోరారు. వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలపై బెదిరింపులు, అక్రమ నిర్బంధాలకు డీఐజీ కోయ ప్రవీణ్ తీరే కారణమని, ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరగాలంటే ఆయన్ను తక్షణం విధుల నుంచి తప్పించాలని, కేంద్ర బలగాలతో ఎన్నికలు నిర్వహించాలని గోరంట్ల మాధవ్ డిమాండ్ చేశారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే బెదిరింపులకు, దాడులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వస్తే వాటిపై నిష్పక్షపాత విచారణ జరగాలి. ఖాకీ చొక్కాల ముసుగులో రౌడీల్లా వ్యవహరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న పోలీసు అధికారులను గుర్తించి సస్పెండ్ చేయాలి. డీఐజీ కోయ ప్రవీణ్ పాత్రపైనా సమగ్ర విచారణ జరిపి, ఎన్నికల విధుల్లో పక్షపాతం లేదా నిర్లక్ష్యం ఉన్నట్లు తేలితే వెంటనే బాధ్యతల నుంచి తప్పించాలి. అధికార పార్టీకి ఒక న్యాయం, ప్రతిపక్షానికి మరో న్యాయం ఉండకూడదు. డీఐజీ కోయ ప్రవీణ్ సహా కొంతమంది పోలీసులు ఖాకీ చొక్కా పైన వేసుకుని, లోపల పసుపు చొక్కా ధరించినట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో వారందర్నీ తక్షణం విధుల నుంచి తప్పించి విచారణ జరపాలి. పోలీసు వ్యవస్థను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం.

కేంద్ర బలగాలతో ఎన్నికలు నిర్వహించాలి:

రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియపై నమ్మకం నిలవాలంటే కేంద్ర ఎన్నికల సంఘం తక్షణమే జోక్యం చేసుకుని కేంద్ర బలగాలను మోహరించాలి. రాష్ట్ర ఎన్నికల సంఘం, గవర్నర్ కేంద్ర ఎన్నికల సంఘంతో సంప్రదించి కేంద్ర బలగాల పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. నామినేషన్లు వేసే ప్రతి అభ్యర్థికి సమాన అవకాశం, ప్రతి ఓటరుకు స్వేచ్ఛగా ఓటు వేసే హక్కు కల్పించాలి. దాడులు, బెదిరింపులు, అక్రమ నిర్బంధాలపై వచ్చిన ఫిర్యాదులను విచారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. పోలీసు వ్యవస్థను రాజకీయ ఒత్తిళ్ల నుంచి విముక్తి చేసి ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, స్వేచ్ఛాయుత ఎన్నికల ప్రక్రియను కాపాడాలని గోరంట్ల మాధవ్ విజ్ఞప్తి చేశారు.